
## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ- సెప్టెంబర్ 2( సత్య నిష్ట)**
అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 101 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన రూ.82,25,800/- (ఎనభై రెండు లక్షల ఇరవైదు వేల ఎనిమిది వందలు) రూపాయల చెక్కులను నేడు నల్గొండ లోని క్యాంపు కార్యాలయంలో అందజేసిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

03 గురువారం సెప్టెంబర్ 2026 | పేజీలు: 3


# విద్యారంగంలో ఫాసిస్ట్ విధానాలను తిరస్కరించండి

### రెండవ రోజూ పిడిఎస్‌యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు

**నల్లగొండ- సెప్టెంబరు 2 (సత్యనిష్ట)**
పిడిఎస్యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు నల్గొండ పట్టణ కేంద్రంలో విజయవంతంగా జరిగాయి. రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా రెండవ రోజు శాస్త్రీయ దృక్పథం, సోషల్ మీడియా, జెన్ జీ విద్యార్థుల ఉద్యమాలు అనే అంశాలపై క్లాసులు నిర్వహించారు. శాస్త్రీయ దృక్పథం క్లాస్ ను భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జిడి సారయ్య బోధిస్తూలి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రపంచంలో దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు పురోగమిస్తుంటే మనదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూఢనమ్మకాలను, ఆశాస్త్రీయమైన భావజాలాన్ని ముందుకు చేస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020లో జ్యోతిషాన్ని బాణామతిని పాఠ్యాంశాలుగా చేర్చడమే దీనికి నిదర్శనం అన్నారు. విద్యార్థులకు శాస్త్రీయమైన పాఠ్యాంశాలను బోధిస్తే చైతన్యవంతమై పాలకులను ప్రశ్నిస్తారని, పోరాటాల్లో బాగా సమయం అవుతారనే భయంతోనే పాలకులు విద్యార్థులను యువకులను మతోన్మాద ముసుగులో ముంచుతున్నారని అన్నారు. 13 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం దేశంలో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని వెనక్కి తెస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు విద్యను నిరుద్యోగులకు ఉద్యోగాలను దూరం చేసింది అన్నారు. దేశంలో ఉన్న చట్టాలన్నింటిని, రాజ్యాంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మారుస్తూ దేశ ప్రజల విద్యార్థుల హక్కులను కాలరాస్తుందన్నారు. విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్స్ , స్కాలర్షిప్స్ లో కోతలు విధిస్తుందన్నారు. కల్బుర్గి గోవింద్ పన్సారే గౌరీ లంకేష్ లాంటి వారిని హత మార్చిందని ఉమర్ ఖలీద్ లాంటి విద్యార్థి నాయకులను జైలులో పెట్టిందన్నారు. రాజ్యాంగమే శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులకు అనవర్చాలని చెబుతుందని ఆ రాజ్యాంగ స్ఫూర్తికి




వ్యతిరేకంగా నేడు బిజెపి పనిచేస్తుందన్నారు. సోషల్ మీడియా అనే అంశంపైౖాణుఖ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అవినా గారు మాట్లాడుతూ జంతర్ మంతర్ లో, జార్ఖండ్ విద్యార్థి ఉద్యమంలో దేశంలో జరుగుతున్న అనేక పోరాటాల్లో సోషల్ మీడియానే ప్రధానమైన పాత్ర పోషించిందన్నారు. ప్రధాన స్రవంతి మీడియా అంతా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అమ్ముడుపోయిందని ప్రజా ఉద్యమాలను ప్రాముఖ్యత స్థితి లేదని అన్నారు. నరేంద్ర మోడీ దేశంలో ఉన్న వేలాది చానల్స్ ను తన గుప్పిట్లో పెట్టుకుని నిత్యం అర్థ సత్యాలను అబద్దాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. నేటితరం విద్యార్థులు సోషల్ మీడియాలో మరింత మెలకువలు నేర్చుకుని ప్రజా ఉద్యమాలకు వీటిని ఉపయోగించాలని అన్నారు. జెన్ జీ విద్యార్థుల ఉద్యమాలు" అనే అంశంపై పిడిఎస్ యూ మాజీ నాయకులు డాక్టర్ గుర్రం నాగయ్య మాట్లాడుతూలి దేశంలో ఉన్న యువకులు తమ డిమాండ్లను సమస్యలను పరిష్కరించడం కోసం కొత్త తరహాలో ఉద్యమాలు నిర్మిస్తున్నారని అన్నారు. ఇటీవల జంతర్ మంతర్ లో జరిగిన విద్యార్థి ఉద్యమం విద్యార్థుల ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందన్నారు. ప్రపంచంలో అనేక దేశాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువగా వస్తున్నాయని అన్నారు. పాలస్తీనా దేశానికి మద్దతుగా అమెరికాలోనే అనేక యూనివర్సిటీలలో విద్యార్థులు ఉద్యమించారన్నారు. బంగ్లాదేశ్ శ్రీలంక నేపాల్ లాంటి దేశాలు విద్యార్థులు ఉద్యమించడం ద్వారానే వారి సమస్యలను పరిష్కరించుకోగలుగుతున్నారని అన్నారు. మనదేశంలో రాష్టంలో ఉన్న అనేక సామాజిక సమస్యలపై విద్యార్థులు నూతన తరహా పోరాట రూపాలతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూలి రెండు రోజులు గా జరుగుతున్న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం అయినాయని అన్నారు. ఈ శిక్షణ తరగతుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాక్షికంగానే కేసులు వెనక్కు తీసుకుందని, విద్యార్థులపై ఉద్యమకారులపై పెట్టిన కేసులను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని , బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిధులను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో 97ను రద్దుచేసి పాలిటెక్నిక్ విద్య ను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచేలా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు . శ్రీకాంత్, బోనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్, రానా ప్రతాప్, కే.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జి మస్తాన్, జగజెంపుల తిరుపతి, మంద నవీన్, రాష్ట్ర నాయకులు పోలే పవన్, సింహాద్రి, ఆర్ ఉదయ్ కుమార్, చరణ్, కే ఝాన్సీ,మ్రి మహేష్, ప్రిన్స్, శ్రీకాంత్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు

- బీసీలకు ఒక న్యాయం ? వేరే సామాజిక వర్గాలకు మరొక న్యాయమా
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్





**హైదరాబాద్-సెప్టెంబర్ 2(సత్య నిష్ఠ)**
గతంలో పలువురు మంత్రులపై వారి కుటుంబ సభ్యులపై అనేక ఆరోపణలు వచ్చాయని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఒక బీసీ మహిళా మంత్రి అయినందునే కొండా సురేఖపై కావాలని కక్షగట్టి వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కొండా సురేఖ కూతురు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచితంగా మాట్లాడిన మాటలకు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగిస్తామనడం ఎంతవరకు సబభని అన్నారు.బీసీ మహిళా మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన,బర్తరఫ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని లింగం గౌడ్ హెచ్చరించారు.

## పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ కోసం ప్రవేశ పరీక్ష

### గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ



**నల్లగొండ, సెప్టెంబర్ 2(సత్య నిష్ట)**
గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ , పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్‌కు సంబంధించి తేదీ .02.09.2026న నల్లగొండ టీఎన్జీవో భవన్, మిర్యాలగూడ, చిట్యాల కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించారు.ఎంపికైన పేద విద్యార్థులకు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి నల్లగొండ టీఎన్జీవో భవన్‌లో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## వరద కాలువకు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్





సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్ తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో అనుసం ధానమైన వరద కాలువ ఐ8,ఐ9 కాలువలకు నీటిని అందించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన మన ఎమ్మెల్యే జైవీర్. ఇందుకు సంతోషించిన రైతులు ప్రజా ప్రతినిధులు జై వీర్ గారి చిత్రపటానికిహాలియాలో పాలాభిషేకం చేయడం జరిగింది. అనుముల మండల పార్టీ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి గారు హాజరై పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షాన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ కొట్టే శంకర్ యాదవ్ హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ సర్పంచ్లు అలుగుల బ్రహ్మానందరెడ్డి రిక్కల సుధాకర్ రెడ్డి మదన్ రెడ్డి, కౌన్సిలర్ నకిరేకంటి సైదులు యేసు రాజు చెరువుపల్లి ముత్యంకరుణాసాగర్ కాంగ్రెస్ నాయకులు కోట నాగిరెడ్డి నిమ్మల లక్ష్మారెడ్డి నిమ్మల లక్ష్మారెడ్డి ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో లిఫ్ట్ మరమ్మత్తులు చేయించి నీటిని విడుదల

### నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్



కోదాడ – సెప్టెంబర్ 2 (సత్యనిష్ఠ) నడిగూడెం మండల పరిధి లోని సాగర్ ఎడమ కాలువ ఎల్.34 లిఫ్ట్ పంపులకు స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ సొంత ఖర్చులతో మరమ్మతు చేపించి బుధవారం నడిగూడెం బస్టాండ్ వద్ద గల సారంగయ్య చెరువులకు నీటిని విడుదల చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడు తూ, సమస్త జీవులకు తాగు నీటి అవసరాల కొరకు చెరువులను నింపటానికి నీటిని విడుదల చేయడం జరిగిందని గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఉంటుందన్నారు. ఉపసర్పంచ్ ఏలూగురి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, గుండు మహేందర్, కాసాని మాధవి గోపీనాథ్, నాగవరపు సరస్వతి రాము, రైతు గుండు పాపయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పల్లపు గోపాల్, కాసాని శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# కేఆర్సీపురంలో ముగిసిన ముత్యాలమ్మ జాతర

- **బోనాలంటేనే కోళ్ల పుంజులు మేకపోతుల మొక్కుబడులు**



**కోదాడ – ఆగస్టు 31 (సత్యనిష్ఠ):** తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగ కు ప్రత్యేక స్థానం ఉంది. అదే సంప్రదాయ వైభవాన్ని కొనసాగిస్తూ నడిగూడెం మండలం లోని కెఆర్సీపురం లో నిర్వహించే ముత్యాలమ్మ తల్లి జాతరకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉత్సవాల కోసం ఏర్పాట్లు పండుగ వాతావరణం. ముత్యాలమ్మ తల్లి అమ్మ వార్లను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచారు. ప్రతి ఏడాది ఈ అమ్మ వార్ల జాతర లను సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. కేఆర్సీపురం తో పాటు చుట్టు పక్కల గ్రామాలలో ఉన్న వారి బంధువులు, ఆత్మీయులు, ఈ ఊరి ఆడబిడ్డలు తండోప తండాలుగా పెద్ద ఎత్తున బోనాల పండుగను నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి బంధువులు తరలి వచ్చి అమ్మ వార్లను దర్శించు కుని మొక్కు బడులు చెల్లించు కున్నరు. బోనాలు సమర్పించడం, ప్రత్యేక పూజలు, మొక్కుబడులు చెల్లించుకోవడం వంటి సంప్రదాయ కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు కొనసాగాయి. కోళ్ల పుంజులు, మేక పోతుల మొక్కుబడులు ప్రత్యేక సంప్రదాయ బోనాల జాతరకు మరో ప్రత్యేకతగా మొక్కుబడుల సంప్రదాయం నిలుస్తోంది. పలువురు భక్తులు తమ కుటుంబ ఆచారాల ప్రకారం కోళ్ల పుంజులు, మేకపోతులను అమ్మవారి వద్దకు తీసుకు వచ్చి మొక్కులు చెల్లించు కుంటారు. ప్రతి ఇంటి ఆచారం, కుటుంబ విశ్వాసాలకు అనుగుణంగా భక్తులు అమ్మ వారిని కొలుస్తూ మొక్కుబడులు తీర్చు ఉన్నారు. దీంతో జాతర సమయంలో కోళ్ల పుంజులు, మేక పోతులతో వచ్చే భక్తులు, బోనాలు సమర్పించే మహిళలు, సంప్రదాయ పూజలు, జాతర కార్యక్రమాల తో ప్రత్యేక మైన పండుగ సందడి. మొక్కుబడులు, సంప్రదాయ ఆచారాల కారణంగా ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు గ్రామ పెద్దలు మరియు గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య యాదవ్, వైస్ సర్పంచ్ దోసపాటి రవి కిరణ్ కుమార్ వార్డు మెంబర్లు అన్ని కులాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు. ముత్యాలమ్మ తల్లి మొదటి బోనం అలుగుబెల్లి నాగేందర్ రెడ్డి స్వరూప దంపతులు తయారు చేసిన కుటుంబ సభ్యులది చెల్లించారు.

# రెవెన్యూ శాఖలో గోపాలకృష్ణ సేవలు అభినందనీయం




- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**కోదాడ–సెప్టెంబర్ 2 (సత్యనిష్ఠ):**నడిగూడెం మండలంలో రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో మండలంలోని కరవిరాల గ్రామ నివాసి గోపాల కృష్ణ రెవిన్యూ డిపార్ట్మెంట్ లో చేసిన సేవలు మరువ లేని వని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పేర్కొన్నారు. నడిగూడెం రెవెన్యూ ఇన్స్పెక్టర్గా నిధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గోపాలకృష్ణ వీడ్కోలు అభినందన సభ స్థానిక తహసిల్దార్ ఎల్ మంగా అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్ పర్సన్ తిరుపమ్మ సుధీర్ పాల్గొని మాట్లాడు తూ మండల వాసిగా తన ఉద్యోగ రీత్యా ప్రజలకు ఎంత గానో సుపరిచితుడుగా ఉంటూ సేవలందించి అందరి మనల్ని పొందారని ఆయన సేవలను కొనియాడారు. ఉద్యోగంలో విరమణ ఉంటుంది కానీ సేవలో విరమణ ఉండదని భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవలు చేయాలని ఆమె ఆకాంక్షించారు. పలువురు సర్పంచులు ప్రజా ప్రతినిధులు విశ్రాంత ఉద్యోగులు గోపాలకృష్ణ సేవలను అభినందించారు. వీడ్కోలు సమావేశంలో మునగల తాసిల్దార్ సరిత, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, నడిగూడెం, కాగిత రామచంద్రపురం పీఏసీఎస్ ఎస్ చైర్మన్లు కొల్లు రామారావు, సంధ్య లింగారెడ్డి, కాంగ్రెస్, బీఆరెస్, సిపిఎం పార్టీల బాధ్యులు బిక్షపతి, నర్సిరెడ్డి, సత్యనారాయణ, కేశవపురం సర్పంచ్ గోసుల రాజేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలిమ గాంధీ, కార్యదర్శి పల్లపు శ్రీను, ఉపసర్పంచ్ ఎలుగురినాగరాజు, విశ్రాంత తాసిల్దారులు జోసఫ్, బిక్షం, రెవెన్యూ ఉద్యోగులు, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, గోపాలకృష్ణ ను ఘనంగా సత్కరించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు నాయకులు అభినందన సభలో పాల్గొని గోపాలకృష్ణ ను ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ మోసపూరిత పాలనపై బిఆర్ఎస్ సమర భేరి

- **పిల్లుట్ల రఘు**

**సత్యనిష్ట ఆర్‌సి హుజుర్నగర్ గరిడేపల్లి**

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది వాటి అమలుకై బి ఆర్ స్ ఆధ్వర్యంలో సమర బేరి సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు బుధవార మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో పార్టీ బహిరంగ సభకు సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ చేసారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లడుతూ  అధికార ంలోకి రాక ముందు నాలుగు వందల ఇరవై హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి ఇష్టను సారంగా పాలన నిర్వహిస్తున్న అభివృద్ధి ని గాలికి వదిలేసి తమ స్వార్థ ప్రయోజనాలకి ఉపయోగించు కోవడం



దారుణం అని అన్నారు రైతు బందు తీసి ప్రజలకు అవసరం లేని పథకాలు పెట్టి నానా యగి చేస్తున్నారు అని ఇది సరైన పద్దతి కాదు అని అన్నారు నేడు సూర్యాపేట మాజీ మంత్రి వర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కేటీర్ గారి ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జరగబోయే భారీ బహిరంగ సభను కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## జానపద కళాకారుల గుర్తింపు కార్డుల దరఖాస్తులకు చేసుకోవాలి : డప్పు సతీష్ అమరవరపు

**సత్యనిష్ట ఆర్ సి హుజుర్నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ తరపున జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు జారీచేయడం మొదలైందని మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ సూర్యాపేట జిల్లా లో అర్హులైన జానపద కళాకారులూ అందరూ స్త్రస్ఎబశ్రీబతీవ.ఏశీవ వెబ్సైట్ ద్వారా సంబంధిత పత్రాలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అమరవరపు సతీష్ కోరారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న అనంతరం ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జానపద కళాకారులూ అందరు సద్వినియోగం చేసుకోవాలని అమరవరపు సతీష్ కోరారు.

# అల్లాడికి అరుదైన గౌరవం, గౌరవ డాక్టరేట్

**కోదాడ - సెప్టెంబర్ 2 (సత్యనిష్ట)** సంఘ సేవ కార్యక్రమాలు సోషల్ సర్వీస్, సమాజ సేవలో అల్లాడి సత్యనారాయణ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు అరుదైన గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారని సత్యనారాయణ అల్లాడి మన మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో జన్మించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడంతో సూర్యాపేటలో నివాసం ఉంటూ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆయన తల్లిదండ్రులు అల్లాడి రామలింగయ్య రంగమ్మ దంపతుల రెండవ కుమారుడు, అతనికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ను బొగ్గుల కుంట లోని తెలంగాణ సరస్వత భవన్లో జరిగిన కార్యక్రమం లో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి అంద జేశారు. ఈ సందర్బంగా డాక్టరేట్ గ్రహీత, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మరియు గూడెపు కుంట తండా ప్రధానోపాధ్యా యులు అల్లాడి సత్య నారాయణ మాట్లాడుతూ ఎలాంటి ప్రతి ఫలం ఆశించ కుండా తాను చేస్తున్న వృత్తి కి న్యాయం చేస్తూ సంఘ సేవ కార్యక్రమం లో చురుకుగా పాల్గొంటూ, సోషల్ సర్వీస్ లో సమాజానికి సేవ చేస్తున్నందు కు సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో



సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యత ను మరింత పెంచిందని, భవిష్యత్తు లో మరింత అంకిత భావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధి కి పునరంకితం అవుతానని వెల్లడించారు. అనంతరం డాక్టరేట్ ఆవార్డు పొందిన అల్లాడి సత్య నారాయణ ని, పి ఆర్ టి యు టి యస్ మండల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు  కాసాని నాగేశ్వరరావు, బత్తిని గోపి  సీనియర్ నాయకులు సామినేని శ్రీనివాసరావు,  పోలూరి శ్రీనివాస రెడ్డి  రణబోతు నర్సిరెడ్డి ఎరగాని వెంకన్న, ఏడుకొండలు, అంబేద్కర్, పరుశరామ్, పీర్ సాహెబ్, పిచ్చయ్య, తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లు, ఆత్మీయులు, స్నేహితులు తదితరులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపినారు.

# పెద్ద సూరారం చెరువును కృష్ణా జలాలతో నింపాలి

- **నల్గొండ జిల్లా చందనపల్లి దగ్గర కాలువ పూడికను తొలగించి, పెద్ద సూరారం చెరువుకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది.**
- **పెద్ద సూరారం చెరువును కృష్ణా జలాలతో నింపాలని డిమాండ్**



**నల్లగొండ- సెప్టెంబరు 2 (సత్యనిష్ట):** పానగల్లు చెరువు D-39 కాలువ పూడికను వెంటనే తొలగించి, పెద్ద సూరారం చెరువును కృష్ణా జలాలతో నింపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం చందనపల్లి సమీపంలో అడ్డంకిగా మారిన కాలువను రైతు బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీళ్లు వస్తున్నప్పటికీ, క్రషర్ మిల్లు వద్ద మట్టి, చెట్లు పేరుకుపోవడంతో సూరారం చెరువుకు నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. అధికారులు తక్షణం స్పందించి కాలువను శుభ్రం చేయించి, పంటలను, తాగునీటి అవసరాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, జానయ్య, రవీందర్, రైతులు మదన్ రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వేదికగా ఐసీసీ టోర్నమెంట్

**ఫిబ్రవరి 14 నుంచి ప్రారంభం**



**స్పోర్ట్స్ :** భారత్ వేదికగా మరో ఐసీసీ టోర్నమెంట్ జరగబోతోంది. ఐసీసీ తొలిసారిగా నిర్వహించబోతున్న మహిళల చాంపియన్స్ ట్రోఫీ–2027కి ఇండియా ఆతిథ్యమివ్వనుంది. ముందుగా ఈ టోర్నీకి శ్రీలంక వేదికగా ఎంపికైంది. అయితే, శ్రీలంక క్రికెట్ బోర్డు(ఎస్ఎల్‌సీ)లో పరిపాలనా అనిశ్చితి నెలకొంది. ఎస్ఎల్‌సీలో ప్రభుత్వ జోక్యం కారణంగా శ్రీలంక చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను కోల్పోయింది. దీంతో ఐసీసీ టోర్నీ ఆతిథ్య హక్కులను భారత్‌కు అప్పగించింది. ఈ విషయాన్ని ఐసీసీ బుధవారం అధికారికంగా ప్రకటించింది. టోర్నీ ఆతిథ్య హక్కుల కోసం భారత్‌తోపాటు బంగ్లాదేశ్, సౌతాఫ్రికా పోటీపడ్డాయి. కానీ మంగళవారం జరిగిన ఐసీసీ బోర్డు మీటింగ్‌లో ఇండియాకు ఆమోదం లభించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14 నుంచి టోర్నీ మొదలుకానుంది. అదే నెల 28న ఫైనల్ జరగనుంది. ముంబై, వడోదరా వేదికగా మ్యాచ్‌లు జరగనున్నాయి. మహిళల చాంపియన్స్ ట్రోఫీ–2027 మహిళల క్రికెట్‌లో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని ఐసీసీ చైర్మన్ జై షా తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక ఐసీసీ మహిళల టోర్నమెంట్ జరుగుతుండటం మహిళల క్రికెట్‌కు, క్రీడాకారిణులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు జోష్ ఇస్తుందన్నారు. తొలిసారిగా జరిగే మహిళల చాంపియన్స్ ట్రోఫీ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ టోర్నీలో ఆరు జట్లు పాల్గొంటున్నాయి. ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక జట్లు పోటీపడనున్నాయి.